# సూర్య

17వ వసంతంలోకి

www.suryaa.com

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శుక్రవారం 26, జూలై 2024 పేజీలు - 8


## ఉత్సవమూర్తులకు హారతిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్య క్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్రయుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 9,02,396.

## అమ్మ హాస్పిటల్, శ్రీ సాయి శ్రీనివాస్ హాస్పిటల్ సీజ్



నేరేడుచర్ల, మేజర్ న్యూస్ ః కలెక్టర్, డిఎం హెచ్ఓ డాక్టర్ కోటా చలం ఆదేశానుసారం గురువారం నేరేడుచర్ల పట్టణంలోని అమ్మ హాస్పిటల్, శ్రీ సాయి శ్రీనివాస్ హాస్పిటల్‌ను నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగిని, సిహెచ్ఓ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్, నర్సయ్య సందర్శించి హాస్పిటల్ నిబంధనలు పాటించని రెండు హాస్పిటల్స్ సీజ్ చేసినట్లు తెలిపారు. హాస్పిటల్ రిజిస్ట్రేషన్, ఫార్మసీ, ల్యాబ్ టెక్నీషియన్, డ్యూడీ డాక్టర్స్ గురించి వివరాలు అడిగి తెలసుకున్నారు. హాస్పిటల్ నియమ నిబంధనలు పాటించి నడిపించాలని, డాక్టర్స్ లేకుండా ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ లేకుండా హాస్పిటల్స్ నడిపిస్తూ ఇన్‌పేషంట్‌లకు అనుమతులు లేకుండా ట్రీట్‌మెంట్ చేస్తున్న హాస్పిటల్స్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.



## ఎల్లారెడ్డిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



### అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనులన్నీ ఆగస్టు 15లోగా పూర్తి చేయాలి


నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనులన్నీ ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన ఎల్లారెడ్డి గూడ జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులు, వంటగది, తాగునీటి సౌకర్యం, ప్రహరీ, పాఠశాల ఆటస్థలం, టాయిలెట్స్, తదితర సౌకర్యాలను పరిశీలించి వివరాలను హెడ్‌మాస్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో టాయిలెట్స్‌తో పాటు తాగునీటి మరమ్మతులు, తరగతి గదులు మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వీటన్నింటిని ఆగస్టు 15 నాటికి పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. పాఠశాల ప్రహరీ ఎత్తు పెంచాలని, ప్రహరీ చిన్నగా ఉండడం వల్ల సాయంత్రం, రాత్రి సమయాలలో పాఠశాలలోకి జులాయిలు వస్తున్నారని, పాఠశాలలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటుతో పాటు సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని, ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థులు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను పూర్తి చేసిన తర్వాత రెండవ విడత తక్కిన సమస్యలన్నింటిపై దృష్టి సారిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. బయోలాజికల్ సైన్స్ పాఠం జరుగుతుండగా, డిజిటల్ విధానం ద్వారా పిల్లల పరిజ్ఞానాన్ని, డిజిటల్ బోధన తీరును ఆయన పరిశీలించారు. గత సంవత్సరం 25 మంది పదవ తరగతి విద్యార్థులకు గాను 22 మంది ఉత్తీర్ణత సాధించారని, ఒకరికి 9.2 జిపిఎ వచ్చిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల మాదిరిగానే ప్రభుత్వ పాఠశాలలో సైతం విద్యార్థులు 10కి 10 జిపిఎ వచ్చే విధంగా కష్టపడి చదవాలని, పాఠశాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, మనిషి జీవితంలో 22 సంవత్సరాలు వచ్చే వరకు చాలా ముఖ్యమని, ఎట్టి పరిస్థితిలలో దీనిని వృధా చేసుకోవద్దని, అలాగే చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా బాగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఎవరికి వారు వారిని తీర్చిదిద్దుకునేందకు కష్టపడం చదవడం ఒక్కటే మార్గం అని తెలిపారు. డిఆర్‌డిఓ, మండల ప్రత్యేక అధికారి నాగిరెడ్డి, పంచాయితీరాజ్ ఈఈ భూమన్న, డిప్యూటీ ఇంజనీర్ మహేష్, ఎంపీడీఓ ఉమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



## చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్

### భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలి





ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో ఉన్న శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన చెర్వుగ ట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించించారు. ఆలయ అర్చకులు, దేవస్థానం కమిటీ జిల్లా కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం దేవాలయ కార్యనిర్వాహక అధికారి గదిలో జిల్లా కలెక్టర్ దేవాలయ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. దేవాలయానికి ప్రతిరోజు, ప్రతి అమావాస్యకు, అదేవిధంగా ప్రతి సంవత్సరం నిర్వహించే జాతరకు లక్షలాది భక్తులు తరలివస్తారని, ఆలయ అధికారులు తెలిపారు. వీరందరికి సరిపోయే విధంగా రవాణ సౌకర్యం, తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. గట్టు పైకి వచ్చే రహదారులను డబుల్ రోడ్డు చేసేందుకు, అదేవిధంగా ఘాట్ రోడ్డు సైతం డబుల్ రోడ్డు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. భక్తులకు ఉదయ సముద్రం నుంచి గోపలాయిపల్లి మిషన్ భగీరథ డబ్లూటీపీ ద్వారా చెరువుగట్టుకి తాగునీటిని అందిస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్‌ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతిరోజు 3 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నామని, ముఖ్యమైన రోజులలో 7 లక్షల లీటర్ల నీరు, జాతర సమయంలో 12 లక్షల లీటర్ల నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు కేవలం 64 టాయిలెట్లు మాత్రమే ఉన్నాయని, అమావాస్య రోజు 30 నుండి 40 వేల మంది భక్తులు వస్తున్నందున బహిరంగ మల, మూత్ర విసర్జన జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ దృష్టికి రాగా తక్షణమే దానిని నిరోదించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని, అలాగే గ్రామ పంచాయితీ ద్వారా పూర్తిస్థాయిలో పారిశుద్య కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దేవాదాయశాఖ సహాయ కమీషనర్ మహేంద్ర కుమార్, ఆలయ ఈవో నవీన్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, డిఆర్‌డిఓ నాగిరెడ్డి, పంచాయితీరాజ్ ఈఈ భూమన్న, ఎంపిడిఓ ఉమేష్, వివిధ శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యేలు



శాలిగౌరారం మేజర్ న్యూస్ః శాలిగౌరరం మండలంలోని పావురాలగూడెం గ్రామానికి చెందిన మామిడిపల్లి మాధవి మరణించగా గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ నాయకులు జన్మదిన వేడుకలు

## మోహన్ రెడ్డి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు కంచర్ల ఆనంద్ రెడ్డి, మంచికంటి సిద్దార్థ పుట్టినరోజు సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, తాజా మాజి జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, సీనియర్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సంస్థాన్ నారాయణపురం(మేజర్‌న్యూస్)ః సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలోని బాలుర గురుపాల పాఠశాలను జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే గురువారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించిన కలెక్టర్ ప్రిన్సిపాల్ పై సీరియస్ అయ్యారు. విద్యార్థులనుఈ సందర్బంగా పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని స్టోర్ రూమ్‌ని పరిశీలించిన ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తరగతి గదిలోని విద్యార్థులతో మాట్లాడి పలు సబ్జెక్టులపై ప్రశ్నలను అడిగారు. పిల్లలు ఇంగ్లీష్ సబ్జెక్టులో కాస్త వెనుకబడినట్లు గుర్తించిన కలెక్టర్ స్పెషల్ క్లాసులు నిర్వమించాలని ప్రిన్సిపాల్‌కి సూచించారు.వర్షకాలం అయినందున విష జ్వరాలు ప్రబలకుండా సరైన శానిటేషన్ పాటించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎం.కృష్ణ, ఎంపీడివో ప్రమోద్ కుమార్, ఎంపీవో జనార్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఆర్ఐ కట్ట పాండు తదితరులు పాల్గోన్నారు.

# అంకెలు గారడీ బడ్జెట్

## సిపిఎం సుధాకర్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వం మాదిరిగానే గౌరవ రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో కూడా వెనుకబడిన ప్రాంతాలను విస్మరించినట్లుగా ఉన్నదని సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై ఉన్న చిత్తశుద్ధి మిగిలిన ప్రజా సమస్యలపై లేదన్నారు. టటతు భరోసా, రైతు భీమా ఎప్పటి వరకు ఏ రకంగా అమలు చేస్తారో నిర్దిష్టంగా బడ్జెట్లో పేర్కొనలేదన్నారు. ముఖ్యంగా సాగునీటి రంగంలో పెండిరగ్లో ఉన్న శ్రీశ్కైలం సొరంగం మార్గాన్ని పూర్తి చేయుటకు తగిన నిధులు కేటాయించాలని, మూసీ ప్రాజెక్టు ఆధునీకరణకు మరియు పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన డిరడి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదిస్తామని ఎలాంటి ప్రకటన చేయకపోవడం అత్యంత బాధాకరమన్నారు. వ్యవసాయ కార్మికులను, కౌలు రైతులను ఏరకంగా ఆదుకుంటారో కూడా చెప్పలేదన్నారు. నియోజకవర్గానికి 3500 గృహ నిర్మాణాలు చేపట్టితే ఇండ్లు లేని నిరుపేదల వరకు ఎప్పటి వరకు పూర్తవుతాయని ప్రశ్నించారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి అన్ని రకాల వృత్తిదారుల, దళిత, గిరిజన, మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ ప్రవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయుటకు ఆరోగ్యశ్రీలో చేర్చాలి. గ్రామీణ పేదలను ఆదుకొనుటకు ప్రభుత్వం తగినన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా అభివృద్ధి సాధ్యం అన్నారు. మహాత్మగాంధీ యూనివర్సిటి, మెడికల్ కాలేజీలకు తగిన నిధులు కేటాయించలేదన్నారు. ప్రజాపాలనలో ఆర్జీలు వచ్చాయని చెప్పారే తప్పా వాటిని ఏ రకంగా పరిష్కరిస్తారో వివరించలేదన్నారు. మొత్తంగా బడ్జెట్‌ను పరిశీలిస్తే రాబడికి పోబడికి తేడా ఉందన్నారు. ఖర్చులకు తగ్గట్లుగా ఆదాయం ఏరకంగా సమకూర్చుకుంటారో బడ్జెట్లో చెప్పలేదన్నారు. గత ప్రభుత్వం లాగా అంకెల్లో కేటాయింపులు చేసి ఖర్చులు పెట్టలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన అంకెలను ఖర్చు చేయాలని అన్నారు. నిర్దిష్టంగా బడ్జెట్ను ప్రజాసంక్షేమానికి, ప్రజల అవసరాల తగ్గట్టుగా కేటాయించి ఖర్చు చేయాలని, లేని ఎడల ప్రజలను సమీకరించి నిర్మాణాత్మక పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# వేముల నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్



శాలిగౌరారం మేజర్ న్యూస్ః నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ ప్రజా గాయకుడు అరుణోదయ కళాకారుడు తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక సారథి ఆత్మీయ సోదరుడు తమ్ముడు వేముల నరేష్ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన పవన్‌సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వేముల నరే ష్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఏర్పాటు చేసిన సంతాప సభలో ప్రజలకు గుర్తు చేశాడు. వేముల నరేష్ కుటుంబ సభ్యులకు వైద్యం పరంగా ఏ ఇబ్బంది వచ్చినా స్వయంగా నా దగ్గరికి రండి ఉచిత వైద్యం అందిస్తానని హామీ ఇచ్చి అనంతరం కుటుంబ సభ్యులకు తన వంతుగా 5000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బాకీ వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు వంగూరి ప్రసాద్ మాదిగ, చిప్పలపల్లి యాదగిరి కట్ట యాదగిరి, శ్రీరాములు, ప్రణీత్, చిప్పలపల్లి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని మంత్రిని కలసిన పాలడుగు నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : శ్రీశైలం సొరంగమార్గానికి నిధులు కేటాయించాలని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో అంతర్భాగమైన దిండి ఎత్తిపోతల పథకం డి పి ఆర్ ను ఆమోదించాలని, మూసి కుడి ఎడమ కాలువల రిపేరు, ఆధునికరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరుతూ బుదవారం నాడు ఉదయం హైదరాబాద్లో నీటిపారుదల శాఖ మాత్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారికి వినతి పత్రం ఇస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున.

# రెండో రోజు కొనసాగుతున్న లోకల్ లారీలకు లోడింగ్ చేపట్టాలి

## గోడౌన్ ఎదుట లారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ఇతర రాష్ట్రాలకు కాటన్ బిల్స్‌ను ఎగుమతి చేసేందుకు లోకల్ లారీలకు అనుమతి ఇవ్వాలని సూర్యాపేట లారీ యజమానుల సంఘం సభ్యులు జిల్లా కేంద్రంలోని బలరాం తండాలో ఉన్న సిడబ్ల్యూసీ గోడౌన్ ఎదుట గురువారం రెండో రోజు ధర్నా నిర్వహించారు. అనంతరం సూర్యాపేట లారీ యజమానుల సంఘం అధ్యక్షులు అనంతుల కృపాకర్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు చెందిన లారీలకు అనుమతులు తక్షణమే రద్దు చేసి స్థానికంగా ఉన్న లారీలకు లోడింగ్ చేపట్టాలని డిమాండ్ చేశారు. నేటి నుంచి మూడు రోజుల పాటు గోడౌన్ ఎదుట నిరసన కార్యక్రమం చెపడుత్నున్నట్లు వెల్లడించారు. మాకు లోడింగ్ పెట్టేవరకు ఇతర రాష్ట్రాలకు లారీలను గోడౌన్‌లోపలికి అనుమతి ఇవ్వమని చెప్పారు. ఎగుమతుల లేక ఇబ్బంది పడుతున్న మాకు వెంటనే లోడింగ్ చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుండు సురేష్, వీరస్వామి, రాంబాబు, మల్లేష్, రాములు, శ్రీను, విజయ్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన తిరుమలేష్



రాజాపేట మేజర్‌న్యూస్ ః రాజాపేట మండలం మల్ల గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సుధాకర్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజీ మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్, బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, ఎర్రగోకుల జశ్వంత్, రెడ్డబోయిన రాజు, గొడుగు రాజు, మల్కల రవి తదితరులు పాల్గొన్నారు.

# అప్పులబాధ తాళలేక పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



దామరచర్ల మేజర్ న్యూస్ః బుధవారం నాడు కొండ్రపోల్ గ్రామానికి చెందిన రాయికింది గోపాల్ తండ్రి విష్ణు మూర్తి(54). గత కొన్ని రోజులుగా అప్పుల వాళ్లు వడ్డీల గురించి వేధింస్తుండంతో బుధవారం రాత్రి సమయంలో కొండ్రపోల్‌లోని తన ఇంటి నందు పురుగులు మందు తాగి చనిపోయాడు. ఇట్టి విషయంలో మృతుని చిన్న కొడుకు మహేశ్ ఫిర్యాదు మేరకు వాడపల్లి ఎస్ఐ. ఇ. రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కొండమల్లెపల్లిలో వర్గపోరుపై

# మీడియాలో వచ్చిన కథనాలు పూర్తిగా అవాస్తవం

### కొత్తపాత అనే తేడా లేకుండా ఎమ్మెల్యే అందరికి ప్రాధాన్యత కల్పిస్తున్నారు.

### వర్గ విభేదాలు కేవలం మీడియా సృష్టి మాత్రమే

### నిజ నిజాలు తెలుసుకొని వాస్తవాలు ప్రసారం చేయడం మీడియా బాధ్యత

### మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు ఉన్నాయని ఒక మీడియా ఛానెల్‌లో వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తమని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాని మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటణలో తెలిపారు. కొంత అనారోగ్య కారణాల వల్ల ఇటీవల జరిగినటువంటి రైతు రుణమాఫీ కార్యక్రమానికి హాజరు కాలేకపోయానని ఈ విషయం ఎమ్మెల్యే బాలు నాయక్‌కి కూడా తెలుసని తెలిపారు. తాను కార్యక్రమానికి హాజరుకాలేకపోయిన తన భర్త దూదిపాల శ్రీధర్‌రెడ్డి ఆ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవే క్షించారని తమ అనుచరులు, మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసారని తెలిపారు. ఇవేవీ మీడియాకి పట్టవని, తాము ఊహించుకుందే నిజమనుకుని అవాస్తవాలు ప్రచారం చేశారని అన్నారు. కానీ వాస్తవాలు తెలుసుకోకుండా ఒక మీడియా ఛానెల్‌లో కాంగ్రెస్ పార్టీలోకి కొత్తవారు రావడం వల్ల పాత వారికి మర్యాద ఇవ్వడం లేదు, వర్గపోరు నడుస్తుంది అనే కథనాలు ప్రసారం చేశారని, అందులో ఏ మాత్రం నిజం లేదు అని తెలిపారు. కొండమల్లేపల్లి మండలంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో పాత వారు కొత్త వారు అనే భేదం లేకుండా సమిష్టి కృషితో అందరిని కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, పార్టీ కార్యక్రమాలలో కలిసి ముందుకు పోతున్నామని, అంతేకాకుండా మా కార్యకర్తలకు, నాయకులకు అందరికి అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన వేళలో అండగా ఉంటున్నామని, కొందరు మాపే కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని ఉపేక్షించబోమని తెలిపారు. ఈ సందర్భంగా మీడియాకి విజ్ఞప్తి చేస్తూ నిజాన్ని తెలుసుకొని నిర్భయంగా చెప్పండి, అవాస్తవాలు, అభూత కల్పనలు ప్రచారం చేయవద్దని కోరారు.

# వ్యవసాయ ఎరువుల షాపులను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి





నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని వ్యవసాయ ఎరువుల డీలర్లు అందరు ఎరువులు, పురుగలమందులు చట్టాలకు లోబడి మాత్రమే వ్యాపారం చేయాలని ఎవరైనా సరే ఎరువులు, పురుగు మందుల చట్టాలను అతిక్రమించినట్టయితే చట్టపరంగా వారి మీద చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారి డా. షేక్ జావేద్‌తో కలిసి జయలక్ష్మీ ఫెర్టిలైజర్స్, పద్మ ఫెర్టిలైజర్స్, అరివింద్ ఫెర్టిలైజర్స్, శ్రీ అక్షయ ఫెర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేశారు. ఫిజికల్ స్టాక్‌ను వెరిఫై చేసిన అనంతరం స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేసి ధరల పట్టికను ప్రతిరోజు అప్డేట్ చేసుకోవల్సిందిగా సూచించారు. పట్టాదారు పాస్‌బుక్ కలిగి ఉండి 18 సంవత్సరాలు నుండి 59 సం.రాల వారు రైతు భీమా చేసుకోవాలని రైతులకు తెలిపారు.

# బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

### గొల్ల కురుమల మేధావుల ఫోరం రాష్ట్ర నేత గవ్వల జంగయ్య



రాజాపేట మేజర్ న్యూస్ః ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు త్వరలో జరగనున్న రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని గొల్ల కురుమల మేధావుల ఫోరం రాష్ట్ర నేత డాక్టర్ గవ్వల జంగయ్య గురువారం ఒక ప్రకటణలో విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వాల్లో గొల్ల కురుమలకు మంత్రి వర్గంలో చోటు ఉండేదని, గత సంప్రదాయం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించాలన్నారు. మూడు దశబ్దాల రాజకీయ జీవితం, సేవతత్పరుడిగా పేరుగాంచిన అయి లయ్య మంత్రిగా అవకాశం కల్పించాలన్నారు. సుమారు 25 శాతం కలిగిన గొల్ల కురుమలకు సముచిత గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన ఉందన్నారు.

# తాడువాయి వద్ద రోడ్డు ప్రమాదం

### మునగాల మెడికల్ షాప్ యజమాని మృతి

మునగాల, మేజర్ న్యూస్: మునగాల మండలం తాడువాయి వద్ద జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనానికి కారు ఢీ కొట్టిన సంఘటన లో మునగాలకు చెందిన మెడికల్ షాప్ యజమాని రాంబాబు అక్కడికక్కడే మృతి చెందాడు.స్దానికులు తెలిసిన వివరాలప్రకారం రాంబాబు వ్యవసాయ పనుల నిమిత్తంకలకోవ వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా తాడువాయి వద్ద వెనకనుంచి కారు ఢీకొట్టడంతో మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమెదు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.

జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలువుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్‌టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు.

సూర్య



# ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ




మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి.కే.ఎం.యుమునుగోడు మండల సమితి సమావేశం కామ్రేడ్ ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సమస్యలపై ఈనెల 29న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో 2. లక్షల 70 వేల కోట్లు కేటాయించాలని కోరారు. గ్రామీణ, మున్సిపాలిటీలలో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజు వారి వేతనం 700 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతం కూలీలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని, గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను అర్హులైన పేదలకు పంచాలన్నారు. నూతన రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు, వితంతువుల పెన్షన్లు, ఒంటరి మహిళల పెన్షన్ కూలీలకు కూలి బంద్ పథకం కింద సంవత్సరానికి 10,000/- ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకన్న, సిపిఐ మండల కార్యదర్శి చాపల శీను, నాయకులు కే.రాములు, పి.జానయ్య, పి.యాదయ్య, ఆర్.పరమేశ పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం : శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని గాంధీనగర్ 39 వార్డుకు చెందిన కొండ్రతి అంజమ్మ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రోడ్లు, భవనాలు, సినీమటోగ్రఫీ శాఖ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే స్పందించి తక్షణ సహాయం కింద పార్టీ శ్రేణుల ద్వారా గురువారం రూ.10 వేల సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, బోనగిరి ప్రభాకర్, బోడ ప్రభాకర్, సాయి, ఆవుల వెంకన్న పాల్గొన్నారు. నల్గొండ మండలం పెద్ద సూరారం గ్రామంలో ముసుకు సుజన అనారోగ్యంతో మృతి చెందగా గురువారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం వారి కుమారులు సైదులు, రవిలను పరామర్శించి వారికి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో దహన సంస్కారాల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి గిరి యాదవ్, మాజీ ఎంపీటీసీ పెండెం రత్నమాల పాండు, ఏడు దొడ్ల వెంకటరామిరెడ్డి, నరేష్ పటేల్, ప్రవీణ్, పురుషోత్తం, వెంకన్న, జానయ్య, యాదయ్య, బిక్షం, లింగయ్య, యాదయ్య, వీరయ్య,కృష్ణయ్య, ముత్తయ్య వెంకటయ్య వాసు తదితరులు పాల్గొని వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి కనగల్ మండలం చర్ల గౌరారం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ తుమ్మల నారాయణ రెడ్డి మరణించడంతో.. వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియచేసారు. వీరి వెంట, కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,మాజీఎంపీటీసీ బోయపల్లి జానయ్య మాజీ సర్పంచ్ లు, చింతల యాదగిరి, కడారి కృష్ణయ్య, స్థానిక నాయకులు బ్రహ్మయ్య, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు బడ్జెట్ కేటాయింపు పెంచాలి

### తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి కేవలం 68 కోట్లు, నీరాకు 25 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కాటమయ్య రక్షణ కవచం అవిష్కరణ సభలో గీత కార్మికులందరికీ ఉచితంగా సేఫ్టీ మోకులు ఇస్తామని చెప్పారు. రెండు లక్షల 50 వేల మంది సభ్యత్వం కలిగి ఉన్న వారిలో లక్ష మందికి ఇచ్చినా 90 కోట్లు అవసరం పడతాయి. నక్లెస్ రోడ్‌లో ఉన్న నీరా కేఫ్‌కు అనుబంధంగా జిల్లాలలో ఏర్పాటు చేసిన మిషనరీకి, దీనిని అన్ని జిల్లాలకు విస్తరించడానికి కనీసం 100 కోట్లు బడ్జెట్ కావాలి. రుణాలు తదితర సంక్షేమం కోసం తగిన బడ్జెట్ కేటాయించాలి. అందుకని ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. చెట్ల పెంపకానికి భూమి, కల్లు కు మార్కెట్, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు 5000 కోట్లు కేటాయించాలని గత అనేక సంవత్సరాలుగా కల్లుగీత కార్మిక సంఘం, గౌడ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఈ ప్రభుత్వమైనా కనీసం 500 కోట్లు కేటాయిస్తుందని ఆశతో ఎదురు చూశాం. కానీ నిరాశ మిగిల్చింది అన్నారు.

# స్మితా సబర్వాల్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలి



గరిడేపల్లి మేజర్ న్యూస్‌: సివిల్స్‌లో దివ్యాంగులు అవసరమా అంటూ దివ్యాంగుల కోటాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వెంటనే వికలాంగులకు క్షమాపణ చెప్పాలని భారత వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడ గిద్దె రాజేష్ అన్నారు. గురువారం గరిడేపల్లిలో దిష్టి బోమ్మ దహనం చేస్తూ రోడ్డుపై బైఠాయించి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులను అవమానపర్చిన స్మితా సబర్వాల్‌పై కేంద్రంలోని ప్రధానమోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకొని ఆమె ఐపీఎస్ సర్వీస్ రద్దు చేయాలని, అంతే కాకుండా వికలాంగుల హక్కుల చట్టం 2016 నిబంధనల మేరకు ఆమెను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు బీఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి, సంఘం జిల్లా, మండల నాయకులు అశోక్, ఎల్లయ్య, నల్గొండ నర్సింహా, మోహిత్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ఆకస్మిక తనిఖీ

### సమస్యాత్మక గ్రామాలపై ఆరా రికార్డుల పరిశీలన

గరిడేపల్లి మేజర్ న్యూస్‌: హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పలు పోలీస్ స్టేషన్లను సూర్యాపేట ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ గరిడేపల్లి పోలీస్ స్టేషను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల పరిశీలన సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, స్టేషన్లో సిబ్బంది వివరాలను, జరుగుతున్న నేరాలపై వాటిని అదుపు, వాటిపై తీసుకుంటున్న చర్యలు అడిగితెలుసుకున్నారు. వారి వెంట కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మత్స్య శాఖధికారిని కలిసిన రమణ ముదిరాజ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : జిల్లా నూతన మత్స్యశాఖ అధికారికి శుభాకాంక్షలు తెలిపిన మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకన బోయిన రమణ ముదిరాజ్. నిబంధనలను తుంగలో తొక్కి మోసపూరితంగా ఏర్పాటు చేసిన జిల్లా నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అడ్‌హక్ కమిటీని వెంటనే రద్దు చేయాలి. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న చెరువు మత్స్య సొసైటీలకు యుద్ధ ప్రాతిపదికన ఎన్నికలు జరిపించాలి. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకనబోయిన రమణ ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మత్స్యశాఖ అధికారిగా పనిచేసిన వెంకయ్య స్థానంలో నూతన మత్స్యశాఖ అధికారిగా నియామకమైన నరసింహరావును కలిసి అభినందించి జిల్లాలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయామన్నారు. నిబంధనలకు నీళ్లు వదిలి జిల్లా నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటులో భాగంగా 11 మంది ప్రమోటర్లకు గాను 17 మంది పోటీలో ఉండగా కేవలం 11 మందిని ఒకేసారి నిలబెట్టి వారే గెలిచినట్లుగా అన్యాయంగా ప్రకటించారని అట్టి కమిటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం నల్లగొండ జిల్లాలో ఉచిత చాప పిల్లల పంపిణీ పథకంలో భాగంగా నీళ్లు లేని చెరువులు కుంటల్లో కూడా చాప పిల్లలు పోసినట్లుగా రికార్డ్స్‌లో నమోదు చేసినట్లుగా తెలుస్తోందని కావునా అట్టి బిల్లులకు కూడా డబ్బులు చెల్లిస్తే విజిలెన్స్ విచారణ తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు కొర్వి శ్రీనివాస్, ముదిరాజ్ నాయకులు పులకరం భిక్షంలు పాల్గొన్నారు.

# నిలిచిన 100పడకల ఆసుపత్రి పనులు పునరుద్ధరించాలి

### తాటికొండ సీతయ్య



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : నిలిచిన 100 పడకల ఆసుపత్రి పనులను పునరుద్ధించాలి అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య కోరినారు. సందర్భంగా అతడు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గకేంద్రంలో గత కెసిఆర్ ప్రభుత్వం 100పడకల ఆసుపత్రిని మంజూరి చేసింది. అప్పటి శాసనస భ్యులు కిశోర్ శంకుస్థాపన చేయగా నూతనంగా గెలిసిన గౌరవ ఎమ్మెల్యే సామెల్ పనులు ప్రారంభం చేశారు. అట్టిపనులు పూర్తి కాకుండానే నెలరోజులు పైగా పనులు ఆపేయడం జరిగింది. అట్టి విషయాన్ని విచారించగా చేసిన పనులకు బిల్లు రానాందున పనులు నిలిపివేసినట్టు తెలిసింది అందువల్ల ఆపిన పనులను తిరిగి ప్రారంభిచాలని రానటువంటి బిల్లులను విడుదల చేయించే విధంగా గౌ స్థానిక శాసనసభ్యులు చొరవ చేయాలని కోరుతూ ఈ ప్రాంత పేద ప్రజలకు సర్కారు వైద్యం అందేవిధంగా ప్రభుత్వం చెర్యలు చేపట్టాలని డిమాండ్ చేసినారు. ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండాగాని రాములుగౌడ్ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గ్రూప్ 2 పోస్టు పెంచాలి గ్రూప్ 1లో 1:100 క్వాలిఫై చేయాలి అని, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి అని అసెంబ్లీ ముట్టడికి పిలుపు సమాచారంతో చింతపల్లి మండలంలోని బిజెవైఎమ్, బిజెపి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగింది అని భాజపా నాయకులు అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యల పరిష్కరిస్తాము. నిరుద్యోగ భృతి అనిపిస్తుంది. జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని నమ్మబలికి ఉచిత హామీల పేరుతో యువతను ఇటు తెలంగాణ ప్రజలను మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి గుర్తుంచుకో తెలంగాణ గడ్డ పోరాటాల గడ్డ పోరాటాలను అక్రమ అరెస్టులతోటి నిలువరించాలనే మూర్ఖపు ఆలోచన, అరిచేతుతో సూర్యుని ఆపడం లాంటిదే, తెలంగాణలో నిరుద్యోగులకు న్యాయం చేసే వరకు, న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నిరుద్యోగుల పక్షాన పోరాటానికి సిద్ధమని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని ఉన్నారు.



**చండూర్ :** బిజెపి రాష్ట్ర కమిటీ ఎలాంటి ధర్నా కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రభుత్వం పిరికి చర్యతో ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. దీని ఉద్దేశించి బీజేవైఎం రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి 8 నెలలు గడుస్తున్నా కూడా 6 గ్యారంటీలు అమలు సరిగ్గా చేయకుండా ప్రతిపక్షాలను అణిచి వేయడం మీద దృష్టి పెడుతుంది అని అన్నారు. ప్రభుత్వం పిచ్చి తుగ్గక్ పాలన కంటే ఎక్కువ అయింది. రానున్న రోజుల్లో ప్రభుత్వంకి బుద్ధి చెప్పే రోజులు ముందలా లోనే ఉన్నాయి అని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే వరకు ఉద్యమం చేస్తామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం జిల్లా నాయకులు పేర్ల గణేష్ ఉన్నారు.

# ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

## గోడకండ్ల సెక్రటరీ పద్మ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామ ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో గ్రామపంచాయతీలో తమ సమస్యలు చెప్పుకోవాలని గోడకొండ్ల పంచాయతీ సెక్రటరీ. పద్మ ప్రజలకు సూచించారు. ప్రజావాణిలో జీరో విద్యుత్ బిల్లు గురించి ఒక్క దరఖాస్తు వచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరూ ట్రాక్టరు వచ్చినప్పుడు చెత్త వెయ్యాలని, అదేవిధంగా రోడ్డుపైన చెత్త వేయొద్దని, పంచాయతీ సిబ్బందికి సహకరించాలని పంచాయతీ సెక్రెటరీ ప్రజలకు సూచించారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లుతామని ఆమె అన్నారు. త్వరలోనే దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహిస్తామని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

# పిఆర్టీయు చౌటుప్పల మండల శాఖ సభ్యత్వ నమోదు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మండలంలోని వివిధ పాఠశాలల్లో పిఆర్టియు సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాట్లాడుతూ ఫోర్‌డిఏలను మంజూరు చేయాలని 50 శాతం పెంచాలని 398 నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని హెల్త్ కార్డ్స్, ఉచిత ఎలక్ట్రిసిటీని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జాలిగామ రామమోహన్ రావు జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ మోటే సత్తయ్య నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు వి.కిషోర్, జడ్.పి.హెచ్.ఎస్ చౌటుప్పల ప్రధానోపాధ్యాయులు కే.శివ కుమార్, రాష్ట్ర నాయకులు సిహెచ్ నరసయ్య ఎస్ శ్రీనివాస్ విశ్వనాథం మండల శాఖ అధ్యక్షులు నరేందర్ రెడ్డి సరిత సుజాత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల పై వివక్ష చూపిన ప్రభుత్వం

## మునుగోడు బిజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : జనాభలో సగభాగం కలిగిన బీసీ, సామాజిక వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపులో బీసీలపై వివక్ష చూపిందని మునుగోడు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ప్రభుత్వం పై మండి పడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పై కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు ఎలాంటి హామీ లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పది లక్షల రూపాయల కార్పొరేషన్ రుణాలు ఇస్తామని చెప్పిన బూటకపు మాటలు ఏమయ్యాయి అని ప్రభుత్వాన్ని ఘాటుగా ప్రశ్నించారు. బీసీలకు కేటా యించిన బడ్జెట్ నిధులతో కేవలం బిస్కెట్లు కూడా రావని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. వెనకబడిన తరగతుల కులాలు అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి మొదటి నుండి చిన్న చూపేనని విమర్శించారు. బడ్జెట్‌ను సవరించి బీసీలకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు.

# ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి

గురువారం నాడు గాంధీనగర్‌లో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వినతిపత్రాలు స్వీకరిస్తున్న స్థానిక 35వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, యువజన సంఘం నాయకులు ఆర్కే శ్రవణ్, రవి, ఏఎన్ఎంలు, వార్డు అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజలు ఈ ప్రజావాణి ద్వారా తమ సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే అవి పరిష్కారం అయ్యేందుకు స్థానిక ఎమ్మెల్యే గారి సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# భీమవరం సూర్యాపేట ప్రధాన రహదారి మరమ్మత్తులు

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః గురువారం నాడు భీమవరం సూర్యాపేట మేన్ రోడ్డు గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గుంతలలో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో వెంటనే స్పందించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆర్‌అండ్‌బి అధికారులను సంప్రదించి రోడ్డు మరమ్మత్తు పనులలో భాగంగా మట్టి, బీటీ ఏర్పాటు చేయించి నేరుగా వెళ్లి మరమ్మత్తు పనులను పర్యవేక్షించి అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

## - బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్లో బీసీలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ బీసీలకు జనాభా దామాషా ప్రకారం 40 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ ఆధ్వర్యంలో గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కళ్ళకు నల్ల గంతలు కట్టుకుని నిరసన ప్రదర్శన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మొత్తం 2,91,159 లక్షల కోట్ల బడ్జెట్లో 65 శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 9,200 కోట్లు కేటాయించి బీసీల గొంతుకోసి తీరని అన్యాయం చేశారన్నారు. గత బీఆరెస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రాష్ట్ర బీసీల బడ్జెట్ తగ్గించుకుంటూనే వచ్చిందన్నారు. ప్రభుత్వం మారితే బీసీల బ్రతుకులు మారుతాయని ఆశించినా ఫలితం శూన్యంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మారినా ఈ బడ్జెట్తో బీసీలకు ఒరిగిందేమీ లేదని 65 శాతం ఉన్న బీసీలకు కేవలం మూడు శాతం నిధులు బడ్జెట్లో కేటాయిస్తే ఏవిధంగా బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర సంపద సృష్టించేది, ఉత్పత్తి చేసేది బీసీలని, సగానికిపైగా పన్నులు కట్టేది బీసీలన్నారు. అప్పులేమో బీసీలకు సంపదేమో అగ్రవర్ణాలకా అని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ నిధులు రెండున్నర కోట్ల బీసీ జనాభాకు పంచితే చాక్లెట్లు బిస్కెట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఇప్పటికే గ్లోబరైజేషన్ లిబరైజేషన్ మార్పుల తర్వాత పెద్ద ఎత్తున యాంత్రీకరణ జరగడంతో పెద్ద పరిశ్రమలు కంపెనీలు రావడంతో చేతివృత్తులు కులవృత్తులు దెబ్బతిన్న కారణంగా బీసీల బ్రతుకులు రోడ్ల పాలవుతున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని 40 వేల కోట్లు కేటాయించి బీసీలపై తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. అంతేకాకుండా బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టి అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా కార్యదర్శి యలిజాల వెంకటేశ్వర్లు, నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, బీసీ యువజన సంఘం నాయకులు యలిజాల రమేష్, బట్టు శ్రీశైలం, రవీందర్, విజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం
26 జూలై 2024

# హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించడంపై హర్షం

- కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలి
- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ మహానగర సమగ్రాభివృాఎద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో రూ.10 వేల కోట్లు కేటాయించడంపై సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, పాతబస్తీ మెట్రో రైల్ జేఏసీ నేత ఈ.టి. నరసింహ హర్షం వ్యక్తం చేసారు. ఇందులో శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో రైల్ విస్తరణకు రూ. 100 కోట్లు, మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ కు రూ. 1500 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ కు రూ.1525 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్ కు రూ. 200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ కు రూ. 500 కోట్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స కు రూ. 3,385 కోట్లు, హైడ్రా కు రూ. 200 కోట్లు కేటాయించడంతోపాటు హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైల్ విస్తరణకు రాష్ట్ర బడ్జెట్ లో రూ.500 కోట్లు కేటాయించడం శుభపరిణామం అని తెలిపారు. కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేసి పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా చెర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ను కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాతబస్తీ మెట్రో రైల్ విస్తరణకు బడ్జెట్ లో నిధులు కేటాయించి, పనులు చేపట్టాక పాతబస్తీ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. పాతనగరం అభివృాఎద్ధిని కాంక్షిస్తూ కేటాయించిన మెట్రో రైల్ నిధులను తక్షణమే విడుదల చేసి, యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి, ఏడాదిలోవు పూర్తి చేసి, పాతబస్తీ ప్రజలకు మెట్రో రైల్ సేవలను అందుబాటులోకి తీసుకరావాలని ఈ.టి. నరసింహ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## ఎంబీసీ చైర్మన్‌ను కలిసిన తెలంగాణ వీరభద్రీయ(వీరముష్ఠి) కేంద్ర సంఘం సభ్యులు





హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఆధ్వర్యంలో డి ఎస్ ఎస్ భవన్ హైదరాబాద్ నందు అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమ మరియు అభివృాఎద్ధి సమావేశం లో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ , కె. అలోక్ కుమార్ (సీఈవో) లను మర్యాద పూర్వకంగా కలుసుకున్న తెలంగాణ వీరభద్రీయ(వీరముష్ఠి) కేంద్ర సంఘం సభ్యులు ఈ సందర్భంగా ఎంబీసీ కులాల స్థితి గతులు తెలుసుకొని వారి యొక్క డిమాండ్స్ మరియు వారి జీవన శైలిని ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్లి వారికీ సరైన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అనంతరం తెలంగాణ వీరభద్రీయ(వీరముష్ఠి) కేంద్ర సంఘం అధ్యక్షుడులు కాటపల్లి . వీరాస్వామి , ప్రధాన కార్యదర్శి చెవ్వ కొండయ్య , కోశాధికారి కాటపల్లి రవికుమార్ , కార్యదర్శి కడెం జంగయ్య , జాతీయ సంఘం కోశాధికారి కాటపల్లి గండిస్వామి , అధికార ప్రతినిధులు కాటపల్లి ఎల్లేష్ (ప్రెస్) చెవ్వ చిత్తరంజన్ మరియు చింతల్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి గంగాధర్ , లు ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ , కె. అలోక్ కుమార్ (సీఈవో) కు శాలువతో సన్మానం చేసి కేంద్ర కమిటీ గోల్డెన్ జూబ్లీ సావనీర్ వీర విజయం సంచికను అందచేశారు.

## పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు దక్కుతాయి : వడ్డేపల్లి రాజేశ్వర రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సీనియర్ నాయకులు వీరమల్ల కేశవరావు నియమితులైన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కేశవరావుని శాలువతో సత్కరించారు. తదనంతరం వారు మాట్లాడుతూ ఓబీసీల అభ్యున్నతో పాటుపడుతూ పార్టీ యొక్క పటిష్టతకు అందరం కృాఎషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు దానబోయిన నర్సింగరావు, దుర్గా ప్రసాద్ రావు, శంకర్ రెడ్డి, ఫణి కుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు..

## 27న శనివార శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మన్సురాబాద్ శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలను 27వ తేదీ శనివారం మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్లు మున్సురాబాద్ గౌడ సహకారం సంఘం అధ్యక్షులు, కంఠమహేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి శ్రీధర్ గౌడ్ తెలిపారు. బోనాల పండుగను పురస్కరించుకొని ఆలయ వద్ద భక్తులకు అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. పరిసర కాలనీల గౌడ కులస్తులు,మన్సురాబాద్ గౌడ కుల సభ్యులు పెద్ద సంఖ్యలో స్వామివారికి బోనాలు సమర్పించి స్వామివారి కృాఎపకు పాత్రులు కావాలని కోరారు. ఈ బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి,మదుయాష్కి గౌడ్ జిహెచ్ఎంసి బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి,చింతల అరుణ సురేందర్ యాదవ్ పలు రాజకీయ ప్రముఖులు హాజరవుతున్నట్లు శ్రీధర్ తెలిపారు.

# భాగ్యశ్రీలో నూతన కలెక్షన్స్ ఆవిష్కరణ

సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరంలో నీ జూబ్లీహిల్స్ రోడ్ నెం.36లో నూతనంగా నెలకొల్పిన భాగ్యశ్రీ జ్యువెలర్స్లో ఆషాడ మాసం సందర్భంగా ప్రత్యేక కలెక్షన్స్ను ప్రదర్శిస్తున్నట్లు భాగ్యశ్రీ జ్యువెలర్స్ అధినేత రోహిత్ గుప్తా తెలిపారు. గురువారం స్టోర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన బంగారు, వజ్రాభరణాలను ప్రదర్శించారు. ఆషాడం మాసం సందర్భంగా బ్రైడల్వేర్తో పాటు వెడ్డింగ్ కలెక్షన్ను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మొన్నటి బడ్జెట్లో బంగారం, వెండిపై సుంకాన్ని తగ్గించడం మంచి పరిణామమని చాలా మంది వినియోగదారులు బంగారాన్ని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు సుంకం తగ్గడం వల్ల చాందిపై ఆర్థిక భారం తగ్గుతుందని ఆయన అన్నారు.



# వేడుక



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎ. పద్మచారీ హనారరీ ఛైర్మన్ జన్మదిన వేడుకలు జరిగాయి . అలుపెరుగని- పోరాట యోధుడు పద్మాచారి దశాబ్ద కాలంగా తెలంగాణ ఉద్యోగుల సంఘానికి అధ్యక్షులుగా పద్మాచారి ఉద్యోగులకు చేసిన సేవలు మరువలేనివి. ఏ చిరు ఉద్యోగికి ఆపద వచ్చిన ఆపద్బాంధవుడిలా ముందుండి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాడే యోధుడు. రెండు సంవత్సరాల క్రితమే పద్మాచారి పదవీ విరమణ పొందారు . ఉద్యోగులందరూ మరలా పద్మాచారి ని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు . పద్మాచారి 62 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మాసబ్ ట్యాంక్ లో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ మెస్ లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో శ్రీ మఠం రవీంద్రకుమార్ తెలంగాణ ఉద్యోగుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కొతలాపూర్ గ్రామం లో జన్మించిన పద్మచారి గారు విద్యార్ధి దశ నుండి సామజిక స్పృాఎహ కలిగి ఉన్నారు. ఎక్కడ అన్యాయం అనిపించినా న్యాయం జరిగే వరకు పట్టు పట్టి న్యాయం జరిగే వరకు పోరాటం చేసే తత్వం ఉన్నవాడు...అని కీర్తించాడు

## ఆధ్యాత్మిక సాధనపై శిక్షణ...



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ఆధ్యాత్మిక విశ్వగురువు సైంటిఫిక్ సెయింట్ గురు విశ్వస్ఫూర్తి ఆశీస్సులతో విశ్వగురు పౌర్ణమిని పురస్కరించుకుని స్ఫూర్తి కుటుంబం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రస్థాన సాధన, ఉచితాసన, ప్రాణాయామ,ధ్యాన సాధన శిక్షణ కార్యక్రమాలు మూడురోజుల పాటు నిర్వహించారు. ప్రఖ్యాత రచయిత్రి (స్ఫూర్తి కుటుంబసభ్యులు) శైలజామిత్ర హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ధ్యానం పట్ల ఆధ్యాత్మికత, మానవతీయలపై ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శైలజామిత్రను ఆత్మీయంగా సత్కరించారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి : వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : జగజ్జనని జగన్మాత ఎల్ల లోకాలనేలుతున్న ఆదిపరాశక్తి ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి లోని గ్రామ దేవత ఏడు గుడిల శ్రీ పోచమ్మ తల్లి ఆలయం నందు నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాల్లో అమ్మవారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి ఒడిబియ్యం బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజేశ్వరరావు దంపతులను ఆశీర్వదించి, ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీర్వాదంతో ప్రతి ఏటా కుటుంబ సమేతంగా బోనం సమర్పించడం జరుగుతుందని అన్నారు.దేశ ప్రజలందరూ కూడ సుఖసంతోషాలతో ఆనందంగా ఆరోగ్యకరంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగింది అని తెలియజేశారు.

సూర్య



# స్థానికంగా ఉండని వార్డెన్లు, హాస్టల్లో జనరేటర్ లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థినిలు



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో హాలియా గురువారం సంక్షేమ హాస్టల్ అధ్యయన యాత్రలో భాగంగా ఎస్సీ గర్ల్స్, బీసీ గర్ల్స్ హాస్టల్స్‌లో సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ వార్డెన్లు స్థానికంగా ఉండటం లేదని వారానికి 2, 3 రోజులు మాత్రమే విధులకు హాజరవుతున్నారని, హాస్టల్లో కరెంటు పోతే ఇన్వెటర్ లేక చదువుకోడానికి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, పాములు, తేళ్లు, హాస్టల్ లోపలికి వస్తున్నాయని అన్నారు, హాస్టల్లో మొత్తం విద్యార్థులు 70 మంది ఉంటే, రెగ్యులర్‌గా 30 మంది మాత్రమే ఉంటున్నారని, మెనూ సక్రమంగా అమలు చేయట్లేదని, రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పి కొత్త దొడ్డు బియ్యం ఇస్తున్నారని, కొత్త దొడ్డు బియ్యంతో భోజనం, కిచిడి, వండితే ముద్దుల ముద్దలు కావడం, నీళ్ల చారు, నీళ్ల కూరలతో విద్యార్థులు కడుపు నిండా తినలేక పస్తులు ఉంటున్నారని, హాస్టల్లో ఉదయం పూట పెట్టాల్సిన టిఫిన్ ప్రతిరోజు రైసు పెడుతున్నారని, ఇడ్లీ వడ పూరి, దోశ వంటి టిఫిన్స్, పెట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు కనుగుణంగా మెస్ చార్జీలు 1500నుండి 2500 వందలకు, ప్యాకెట్ మనీ 1000 రూపాయలు పెంచాలని అన్నారు, హాస్టల్ ప్రారంభించి నెల రోజులు పూర్తవుతున్న నేటికీ నోట్ బుక్స్ బట్టలు దుప్పట్లు ప్లేట్లు గ్లాసులు ఇవ్వలేదని, విద్యార్థులకు పోటీ పరీక్షల మెటీరియల్ ప్రభుత్వం అందించాలని,విద్యార్థినిలకు ప్రభుత్వ డాక్టర్ రెగ్యులర్‌గా మెడికల్ చెక్ అప్ చేయాలని జీవో ఉన్న అది అమలు కవడం లేదని, జ్వరం వచ్చిన కడుపు నొప్పి లేచిన అనారోగ్యం పాలైన పట్టించుకునే నాథుడు లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం ప్రతి హాస్టల్లో ఆట వస్తువులు, లైబ్రరీ, దినపత్రికలు, అన్ని తరగతుల విద్యార్థులకు ట్యూషన్ ప్రారంభించాలని, ఖాళీగా ఉన్న వర్కర్ పోస్టులను భర్తీ చేయాలని, పై అధికారులు రెగ్యులర్‌గా హాస్టల్‌లను సందర్శించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు కొమ్ము జీవన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమావేశాలకు తరలి వెళ్లిన లియాఫీ నాయకులు



కోదాడ, మేజర్‌న్యూస్ : సిద్దిపేటలో జరిగే లియఫీ సికింద్రాబాద్ డివిజన్ ముఖ్య నాయకుల సమావేశానికి కోదాడ ఎల్‌ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ (లియోఫీ) అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కోదాడ ఎల్‌ఐసి కార్యాలయం నుండి తరలి వెళ్లారు. సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘం బలోపేతంగా ఉండాలని, ఎల్‌ఐసి ఎజెంట్లు అందరూ ఐక్యంగా ఉండాలి అన్నారు. ఇట్టి సమావేశాల్లో ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించినున్నట్లు తెలిపారు. సమావేశాలకు వెళ్లిన వారిలో కోశాధికారి షేక్ సోంద్ మియా, జోనల్ జాయింట్ సెక్రటరీ కొపొ్పజు సూర్యనారాయణ, జోనల్ ఈసీ మెంబర్ బివిఎల్. కాంతారావు, డివిజన్ ఉపాధ్యక్షులు గొంగిరెడ్డి నాగిరెడ్డి, జాయింట్ సెక్రటరీ ఆలీషాల యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధిర వెంకటరెడ్డి, పబ్లిసిటీ కన్వీనర్ నంద్యాల రామిరెడ్డి తదితరులు తరలి వెళ్లారు.

# పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నేరేడుచర్ల మేజర్ న్యూస్ః హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని హుజూర్‌నగర్, మఠంపల్లి, గరిడేపల్లి, నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్లను జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ గురువారం పరిశీలించారు. ఆయన వెంట డిఎస్పీ శ్రీధర్ రెడిడ, సీఐ చరమంద రాజు, సంబంధిత ఎస్‌ఐలు ఉన్నారు. మట్టపల్లి బ్రిడ్జి వద్ద అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఎస్పీ పరిశీలించారు. సరిహద్దు వెంట అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. నేవ ప్రవృత్తి తెలుపు మ్యాపులు, మండల భౌగోళిక స్థితిగతులు, సరిహద్దు పరిస్థితులు, హిస్టరీ షీట్స్ గురించి ఆయా పోలీస్ స్టేషన్ అధికారులను అడిగారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. పాత నేరస్తులు, గంజాయి సంబంధిత కేసుల్లో ఉన్న నేరస్తులు, నిందితులపై నిఘా ఉంచాలన్నారు. గంజాయి మూలాలు లేకుండా నివారించడం కోసం కృషి చేయాలని సూచించారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా నందినగర్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్‌ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్.

# చేనేత పరిరక్షణకు చేనేత కళాకారులు ఐక్యం కావాలి

## పోచంపల్లిలో చేనేత పరిరక్షణ మహా ర్యాలీ






భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : చేనేత కళాకారులు, కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయడం ద్వారానే చేనేత పరిరక్షణ సాధ్యమవుతుందని పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన్, గజం అంజయ్య, చింతకింది మల్లేశం అన్నారు. గురువారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో చేనేత పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో టై అండ్ డై అసోసియేషన్ సౌజన్యంతో అధ్యక్షుడు భారత లవ కుమార్ అధ్యక్షతన చేనేత పరిరక్షణ మహా ర్యాలీ స్థానిక నేతన్న విగ్రహం నుండి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పోచంపల్లి మండలం తోపాటు వివిధ జిల్లాల నుండి చేనేత నాయకులు, ప్రతినిధులు,కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతన్న విగ్రహం, ఆచార్యకొండ లక్ష్మణ్ బాబుజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చేనేత వస్త్రాలకు జిఐ గుర్తింపు లభించిన కూడా ప్రభుత్వం నుంచి అందిస్తున్న చర్యలు మాత్రం శూన్యమని వారు అన్నారు. అంతంతమాత్రంగా ఉన్న చేనేత పై నేడు ప్రింటెడ్ చీరల బెడద ఎక్కువైపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రింటెడ్ చీరలను అరికట్టడంలో కేవలం అమ్మిన దుకాణదారులపై చర్యలు తప్ప తయారీదారుడుపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నామమాత్రపు దాడులు నిర్వహించడం పట్ల ప్రింటెడ్ చీరలు విపరీతంగా చేనేత వస్త్రాలకు గిరాకీ లేకుండా పోయిందని వారు వాపోయారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా చేనేత పరిశ్రమపై ఎంతోమంది కళాకారులు ఆధారపడి జీవిస్తున్న ప్రభుత్వం నుంచి వారికి ఎలాంటి సంక్షేమం అందించడం లేదని వారు అన్నారు. రైతు తర్వాత చేనేత అనే నిదానంతో చాటి చెప్పడం తప్ప ఆచరించడం ఏ మేరకు లేదని వారు అన్నారు.చేనేత కార్మికులు రూపొందించిన వస్త్రాలను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయాల్సిన అంశం ఉన్నా కూడా అది ఏ మేరకు కూడా ఆచరించడం లేదని వారు వాపోయారు. నేడు పరిశ్రమ పూర్తిగా కనుమరుగైపోయే స్థితిలో ఉందని వాటిని ప్రభుత్వం ఇకనైనా మేలుకొని తక్షణమే చర్యలు చేపట్టే విధంగా కృషి చేయాలని వారు అన్నారు. చేనేత కళాకారులు రూపొందించిన ప్రతి వస్త్రాన్ని ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసి వారికి చేతినిండా పని కల్పించే విధంగా తోడ్పడాలని వారు కోరారు. కేంద్ర రాష్ట్ర ఎన్ఫోర్మెంట్స్ అధికారులతో జిఐ పేటెంట్ ఉన్న వస్త్రాలను ప్రింటెడ్ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చట్టాలను అమలు చేయాలని వారు అన్నారు. ఇకనైనా రాష్ట్రవ్యాప్తంగా కార్మికులంతా ఐక్యంగా ఉద్యమం చేసి మన సమస్యలను ప్రభుత్వానికి విన్నవించే వరకు కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎన్ఫోర్మెంట్ అధికారి వెంకటేశం మాట్లాడుతూ ప్రింటెడ్ వస్త్రాల పై చర్యలు తీసుకుంటున్నాం అని, చేనేత ప్రింటెడ్ రూపొందించిన వస్త్రాల తయారీదారులు విక్రయదారులపై ఇప్పటికే పలు దాడులు నిర్వహించి వారిపై చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిల్క్ మార్క్ చెన్నై ప్రతినిధి శ్రీనివాస్, చేనేత జోలి జిల్లా సహాయ సంచాలకులు విద్యాసాగర్, జాతీయ అవార్డు గ్రహీతలు జిల్లా వెంకటేష్, తడక రమేష్, దుద్యాలశంకర్, రాష్ట్ర చేనేత నాయకులు కూరపాటి రమేష్, తడక వెంకటేష్, ఎర్ర మాధవ్ వెంకన్న, తడక యాదగిరి, ఏన్నం శివకుమార్, చేనేత కార్మిక చీరల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు రాపోలు శ్రీనివాస్, మహాజన సంఘము ఉపాధ్యక్షులు అంకం మురళి, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ, సిల్క్ మర్చంట్ అధ్యక్షుడు సూరపల్లి రవీందర్, ఆచార్య కుండా లక్ష్మణ్ బాపూజీ మర్చంట్ యూనియన్ అధ్యక్షుడు గుండు శ్రీరాములు, చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చింతకింది రమేష్, టై అండ్ డై గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజ్, ఉపాధ్యక్షులు ఈపూరి ముత్యాలు, కుడికాల రామనరసింహ, సహా కార్యదర్శి గంజి బాలరాజ్, దోర్నాల సత్యనారాయణ, నాయకులు సూరపల్లి రమేష్, అంకం పాండు పాల్గొన్నారు.